


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 23 ఏప్రిల్ 2024 9 పేజీలు


## శ్రీరామ నామ స్మరణతో

# మారు మోగిన కొండగట్టు





- కాషాయమైన కొండగట్టు..
- దారులన్నీ కొండగట్టుపైకే...
- అసౌకర్యాలకు నిలయం కొండగట్టు..

సూర్య మల్యాల

2లో





## ప్రజల పక్షాన కొట్లాడుదాం

# బలమైన ప్రతిపక్షంగా ఉందాం

-సమిష్టిగా కృషి చేస్తే కరీంనగర్ పార్లమెంట్ మనదే

-మే 10న సిరిసిల్లలో కేసీఆర్ రోడ్ షో

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

సూర్య రాజన్న సిరిసిల్ల.



ప్రజల సమస్యలే ఎజెండాగా, కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో సోమవారం సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పై వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉన్నాయని, కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని క్యాడర్ను కోరారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదన్న కేటీఆర్, ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క పాఠశాల, (మిగతా 2లో)



కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

# నామినేషన్ దాఖలు చేసిన వెలిచాల రాజేందర్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

# మావోయిస్టుల వివరాలు ఉన్న పోస్టర్ విడుదల

- ఇందులో ఉన్న వారి సమాచారం ఇస్తే నగదు బహుమతి - పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

సూర్య-గోదావరిఖని:

2లో





# శ్రీరామ నామ స్మరణతో మారు మోగిన కొండగట్టు

**- కాషాయమైన కొండగట్టు. - దారులన్నీ కొండగట్టుపైకే... - అసౌకర్యాలకు నిలయం కొండగట్టు..**

**సూర్య మల్యాల**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్నహనుమాన్ జయంతి ఉత్సవాలు ఈనెల 22నుండి 24 వరకు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భక్తులు అంజన్న దీక్షపరులు వందల కిలోమీటర్ల దూరం నుండి వివిధ జిల్లాలు ప్రాంతాల నుండి కాలినడకన పాదయాత్రతో చేరుకున్నారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అంజన్న దీక్ష పరులు కాలి నడకన ఓం శ్రీ రామ జయ రామ జయ జయ రామ జై హనుమాన్ అంటూ దీక్షపరులు కొండగట్టులో మార్మోగుతున్నాయి. కొండగట్టుకు చేరుకుని కోనేరులో స్నానమాచరించి అంజన్న ను దర్శించుకుంటు న్నారు. అనంతరం దీక్షాపరులు మాల విరమణ



చేసుకున్నారు. దీక్షాపరులు కాషాయ బట్టలతో కొండగట్టు వేలాది మంది తరలి రావడంతో కొండగట్టు పైన కాషాయమయంతో పులుముకొని అంజన్న సేవలో తరించారు. భక్తులకు దాహార్తి తీర్చుకునేందుకు క్యూలైన్లలో కొండగట్టులో భక్తులకు సరైన నీటి వసతి లేక భక్తులు స్వాములు ఇబ్బంది పడ్డారు. కొండగట్టు చిన్నహనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసినప్పటికీ భక్తులకు అరకొర సౌకర్యాలు అందుతున్నాయి. భక్తులు దీక్ష పరులు స్నానం చేసేందుకు కోనేరులో నీరు అపరిశుభ్రంగా మలినమై ఉన్నాయి. ఎప్పటికప్పుడు నీటిని శుభ్రం చేసే మంచి నీటితో కోనేరు నింపాలి కానీ అధికారులు అలా చేయకుండా నిబంధనలు గాలికి వదిలేశారు.. ఈ సమస్యలన్నీ అధికారులకు కళ్ళ ముందు కనబడుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. కొండగట్టుగుట్ట పైన అక్కడక్కడ ఆ పరిశుభ్రంగా పారిశుద్ధ్యం తాండవిస్తుంది. ఇన్ని సమస్యలు జయంతి ఉత్సవాలలో భక్తులకు అసౌకర్యాలు సమస్యలు ఏర్పడుతున్న ఉత్సవ కమిటీ ఆలయ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు దీక్షపరులు మండిపడుతున్నారు.

# మావోయిస్టు ల వివరాలు ఉన్న పోస్టర్ విడుదల

**-ఇందులో ఉన్న వారి సమాచారం ఇస్తే నగదు బహుమతి -పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం కమిషనరేట్ పరిధిలో నిషేధిత మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్న కొంతమంది వ్యక్తుల ఫోటోలతో కూడిన వాల్ పోస్టర్ ను ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ మేరకు సోమవారం కమీషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు ఇతర అధికారులతో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడంతోపాటు సిపి స్వయంగా తయారుచేసిన "ఇక మారు సోదరా" అనే కరపత్రాన్ని సైతం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు మావోయిస్టు పార్టీకి చెందిన వారికి ఎటువంటి పరిస్థితుల్లో సహకరించవద్దని, తాము విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న వారి వివరాలు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అవసరం అయితే తన ఫోన్ నెంబర్ 08728-271333, పెద్దపల్లి డిసిపి 8712656502, మంచిర్యాల డిసిపి, 8712656503, ఎస్ఐబి 8712656596 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలిసిన వివరాలు చెప్పాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల గురించి సమాచారం ఇచ్చినవారికి పోస్టర్ లో పేర్కొన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోపియంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. అజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టు పార్టీకి చెందిన సోదరులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు.. అందరి మధ్య ప్రజా జీవనంలోకి వచ్చి ప్రజా సమస్యల పై చట్ట బద్దంగా పోరాడాలని సూచించారు. ప్రజలు మీ వెంటే ఉంటే జనజీవన స్రవంతిలోకి వచ్చి రాజ్యాంగబద్ధంగా జరిగే ఎన్నికల్లో ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లోకి వెళితే పోలీసులు వారికి సెల్యూట్ చేస్తారని అన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 14 ఫిర్యాదులు స్వీకరణ.**

**సూర్య జగిత్యాల**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల నుండి 14 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 14 ఫిర్యాదులు స్వీకరించి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## పాత కక్షలతో కుటుంబం పై దాడి

**- వాహనాలు ధ్వంసం, - ముగ్గురికి తీవ్ర గాయాలు**

**సూర్య కోనరావుపేట**

పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని ఒక కుటుంబం పై రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తులు దాడి చేయగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారి వాహనాలను ధ్వంసం చేశారు. పోలీసులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన కూతాడి బాబు కుటుంబానికి,లోకిని ఎల్లవ్వ, ప్రశాంత్ కుటుంబాలతో పాత కక్షలు ఉన్నాయి. గత 15 రోజుల క్రితం కుతాడి బాబు తమ ఇంట్లో చొరబడి రూ.50 వేలు ఎత్తుకెళ్లాడని,ఎల్లవ్వ మెడలోని పుస్తేలతాడు దొంగతనానికి ప్రయత్నించాడని కోనరావుపేట పోలీసులకు ఎల్లవ్వ కుమారుడు లోకిని సతీష్ పిర్యాదు చేశాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి కుతాడి బాబు, అతని తండ్రి కనకయ్య,భార్య శిరీష కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో భోజనం చేస్తుండగా లోకిని సతీష్, లోకిని ప్రశాంత్, లోకినీ దేవయ్య లతో పాటు వారి కుటుంబసభ్యులు కారంపొడి , గొడ్డల్లతో,కర్రలతో వచ్చి మహిళలు బాబు కుటుంబ సభ్యులపై కారంపొడి చల్లగా గొడ్డల్లతో దాడి చేశారు. వారి ఇంటి వద్ద ఉన్న కారు,ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. బాబు తండ్రి కనుకయ్యకు తీవ్రగాయాలు కాగా కుటుంబ సభ్యులు ప్రాణభయంతో పరుగులు తీయగా స్నేహితుల సహాయంతో సిరిసిల్ల హాస్పటల్ తీసుకు వెళ్లారు.విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ఆంజనేయులు హాస్పటల్ వెళ్లి బాధితులను పరిశీలించి వివరాలను సేకరించారు. అనంతరం ధర్మారం గ్రామంలో జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. కుతాడి బాబు ఫిర్యాదు మేరకు లోకిని సతీష్, ప్రశాంత్, దేవయ్య లతో పాటు వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మాలవిరమణ కొరకు అంజన్న స్వాముల కొండగట్టుకు పాదయాత్ర

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రానికి చెందిన 9 మంది హనుమాన్ మాలదారులు సోమ వారం కొండగట్టు శ్రీ ఆంజనే య స్వామి దేవస్థానానికి పాదయా త్ర ద్వారా బయలుదేరారు. హను మాన్ చిన్న జయంతి సందర్భంగా మంగళవారం కొండగట్టు చేరుకుని స్వామివారిని దర్శించుకుని మాలవిరమణ చేయనున్నట్లు పాదయాత్ర ద్వారా అంజన్న కోవెలను చేరనున్న స్వాములకు కుటుంబ సభ్యులు మంగళహారతులతో సాగనంపారు. సుమారు 55 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా కొండగట్టు క్షేత్రానికి స్వాములు చేరనున్నారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ మండలంలోని గ్రామల రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పంటలు విరజిల్లాలని ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని మొక్కనుట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వాములు సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, దారవేని రవి,చేపూరి రాజు, బోగొండ సంతోష్, చుక్క నరేష్, మారం శ్రీనివాస్, ఎల్కపల్లి సంతోష్, అజయ్, మహేష్ ఉన్నారు.

## ప్రజల పక్షాన కొట్లాడుదాం-బలమైన ప్రతిపక్షంగా ఉందాం.

(మొదటి పేజి తరువాయి)

ఒక్క కళాశాల తీసుకొచ్చాడా ? ఒక్క గుడి కట్టాడా ? ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చరా అని ప్రశ్నించారు. ఒక్క రూపాయి పని చేయని బండి సంజయ్ కు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. మోడీ పదేండ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయని, తెలంగాణకు ఏమి చేయని బిజెపి కి, కరీంనగర్ కు నయాపైసా పని చేయని బండి సంజయ్ కు ఓటు ఎందుకు వేయాలో ప్రజల్లో చర్చ పెట్టాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 8 నుంచి 10స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయని, బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు వలన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుందని, ప్రతి కార్యకర్త తరలివచ్చి కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలన్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారన్న ఆయన కష్ట కాలంలో నా వెంట నిలిచిన మీకు నేను అండగా ఉంటాన్నారు. భవిష్యత్తు లో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కార్యకర్తల గెలుపు కోసం కష్టపడ్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని, కాంగ్రెస్ లో చేరని వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

## కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వొడితల ప్రణవ్, పురుమల్ల శ్రీనివాస్ తో కలిసి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేసినారు.ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని జ్యోతిబా పూలే మైదానం నుండి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

## వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు**

**సూర్య సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో సోమవారం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తో కలిసి దుద్దిళ్ల శ్రీను బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ వంశీ కృష్ణ ఎంపీగా విజయం సాధిస్తే నియోజకవర్గానికి ఎంతగానో మేలు చేస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో పత్తి ధర 7400

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు సోమవారం 32 వాహనాలలో 501 క్వింటాల విడిపత్తిని విక్రయించడానికి రైతులు తీసుకువచ్చారు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు గరిష్టధర 7400 కనిష్ట ధర 6600 మోడల్ ధర 7300 రూపాయలతో కొనుగోలు చేశారు సంచుల్లో పత్తికి గరిష్ట ధర 6800 కనిష్టధర 5500 మోడల్ ధర 6600 రూపాయలతో కొనుగోలు చేశారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు అవకాశ వాదులు

## - దేశం కోసం పనిచేసేది బీజేపీ మాత్రమే. - రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ పడుతుతు న్నటువంటి అభ్యర్థులు,రాజేందర్ రావ్, వినోద్ కుమార్ రాజకీయ పురావాసం కోరేటు వంటి అవకాశవాదులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ఆరోపించారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జీలతో సోమవారం మండల కేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైంటువంటి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కి ఆదరణ లేదని కేవలం ఉనికి కోసమే పోరాడుతు న్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఏనాడైనా



ప్రజాక్షేత్రం తో సంబంధం ఉందా అని ప్రశ్నిం చారు. దేశ వ్యాప్తంగా మోదీ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాధ్యత బీజేపీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. గతంలో కంటే రెట్టింపు మెజారిటీ తో బండి సంజయ్ ను గెలిపించుకుందామని పిలుపుని చ్చారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వ రాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యవర్గ సభ్యులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు పాల్గొన్నారు.

# డాక్టర్ కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ముక్క కృష్ణమూర్తి మనవడు, డాక్టర్ నవీన్, డాక్టర్ స్వాతి ల కుమారుడు సాయి నివేశ్ మృతి చెందాడు. సోమవారం డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నవీన్, డాక్టర్ స్వాతిలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నామినేషన్ ల జోరు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) , ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్ , జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్ , జనగామ నరేష్ , ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ , జాడి ప్రేమ్ సాగర్ (రెండవ సెట్) , దాగం సుధా రాణి , ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేసారని, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య లు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు నాలుగు రోజులు కలుపుకొని ఇరవై ఐదు మంది అభ్యర్థులు మొత్తంగా 31 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు తెలిపారు.

# సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- రైతులకు అవసరమైన టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలి**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరపై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగి సీజన్ కు సంబంధించి నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నేడే చిన్న హనుమాన్ జయంతి

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ చైత్ర శుద్ధ పౌర్ణమి మంగళవారం భక్తులు హనుమాన్ జయంతోత్సవాన్ని జరుపుకున్నారు. త్రిమూర్తి స్వరూపుడైన హనుమంతుడు అన్ని కార్యాల్లో విజయం సాధించాడని తెలిపే ఈరోజును హనుమాన్ వీరోచిత విజయోత్సవ దినంగా శ్రీరాముడు ఆంజనేయుని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న రోజుగా పేర్కొంటారు. సప్త చిరంజీవుల్లో ఒక్కడైనా హనుమానును నిత్యం ఆరాధిస్తే సర్వ కార్యాలు సిద్ధిస్తాయని అపజేయమనేది ఉండదని శాస్త్ర వచనం. ఆంజనేయుడికి ఇష్టమైన మంగళవారం కలిసి రావడంతో విశిష్టత సంతరించుకుంది. ఈ రోజున మాలాదరణలు చేసి దీక్షలు ప్రారంభిస్తారు. మాలాధారణ చేసిన స్వాములు మాల విరమణ చేస్తారు. అగ్రహారం హనుమాన్ ఆలయంలో అభిషేక అర్చనలు ప్రత్యేక పూజలు జరగనున్నాయి.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

**- రూరల్ సిఐ కిషోర్**

**సూర్య, వీణవంక**



రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ అన్నారు. సోమవారం వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎస్ఐ తోట తిరుపతి అధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ఓటర్లను మద్యం, డబ్బులతో ప్రలోభ పెట్టడమే కాకుండా పార్టీల నాయకులు తమకే ఓటు వేయాలని బెదిరిస్తే తమకు సమాచారం అందిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ప్రజలు ఓటును నిర్భయంగా వినియోగించుకొనేందుకు అండగా ఉండేందుకు కేంద్ర పోలీస్ బలగాల కవాతు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# కళా రత్న అవార్డు అందుకున్న పుష్పాల సంహిత

**సూర్య-గోదావరిఖని:**



తెలుగు రాష్ట్రాల్లో కూచిపూడి, జానపద నృత్య కళాకారిణి గా అతి చిన్న వయసులో పేరు ప్రఖ్యాతలు గడిచిన పుష్పాల సంహిత కళా రత్న అవార్డు అందుకుంది. శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సోమవారం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు-2024 కార్యక్రమానికి అతిథులుగా హాజరైన సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్, నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపటి అనిల్, చిర్ర రాజు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, సంస్థ గౌరవాధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, సంస్థ బాధ్యులు సురభి శ్రీధర్, సిహెచ్.కిషన్ రావు తదితర ప్రముఖులు సంహితకు కళారత్న అవార్డును అందజేసి అభినందించారు. ఇప్పటికే సంహిత 750 కి పైగా కళా ప్రదర్శనలు ఇచ్చి కళాభిమానుల ప్రశంసలు అందుకొని ఎన్నో అవార్డులు పొందినందుకుగాను, సంహితను కళా రత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వహకులు సురభి శ్రీధర్ తెలిపారు. కాగా సుహిత అవార్డును అందుకోవడం పట్ల గోదావరి కళా సంఘాల సమాఖ్య కళాకారులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాక్సింగ్ ఎలైట్ యూత్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తేదీ 24-04-2024రోజున ఉదయం 09గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెలక్షన్లో ప్రతిభ చూపిన వారిని తేదీ 26-04-2024 నుండి 28-04-2024 రోజులలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం బాక్సింగ్ హాల్ లో జరిగే రాష్ట్రస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. 2006జనవరి నుంచి 2007డిసెంబర్ 31 లోపు జన్మించిన మెన్ అండ్ ఉమెన్ ఇందులో పాల్గొనడానికి అర్హులు .వారి వెంట మున్సిపాలిటీ ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డు ,రెండు ఫోటోలు, ఎంట్రీ ఫీజు 200/-తీసుకొని రాగలరని, ఇతర సమాచారం కోసం ఈ నెంబర్ కు 9100668474 సంప్రదించి రాగలరని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఫజలుల్ రహమాన్ తో పాటు ఆ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోలు బిక్షపతి,పోలు వెంకటేష్, రామన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గొర్నకొండ రాజు లు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నివాసములో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫజలుల్ రహమాన్ మాట్లాతూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నాయకత్వంలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు తీసుక వస్తామని, కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పచెప్పిన సమర్ధవంతంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఓల్లాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకుడు మహమ్మద్ సలీంపాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి శ్రీనివాస్, మేడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నవీన్ కుటుంబానికి పలువురి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ముక్క కృష్ణమూర్తి మనవడు, డాక్టర్ నవీన్, డాక్టర్ స్వాతి ల కుమారుడు సాయి నివేశ్ మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నవీన్, డాక్టర్ స్వాతిలను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, బత్తుల రాజ్ కుమార్ లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలి

**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య, జమ్మికుంట రూరల్**



మరి కొద్ది రోజులలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. సోమవారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, జమ్మికుంట సీఐ వరగంటి రవి సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో సమస్యాత్మకమైన గ్రామాలు అయిన జమ్మికుంట మండలంలోని సైదాబాద్, కోరపల్లి, విలాసాగర్, తనుగుల, వావిలాల గ్రామాలలో ఎన్నికల నియమావళిలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ, జమ్మికుంట సీఐ రవి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా, స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వారు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, జమ్మికుంట సిఐ వరగంటి రవి, సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 23 ఏప్రిల్ 2024



# భాషా పండితులకు పదోన్నతులు కల్పించి, టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, అల్లీపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కర్ర శ్రీమతి ల ఉద్యోగ విరమణ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు ఉద్యోగ జీవితం లో చేసిన సేవలను, సామాజిక చైతన్యాన్ని, జాతీయ భావాలను, దేశభక్తి ని కొనియాడారు. దేశం గర్వించే ఎందరో దేశభక్తులను తయారు చేసారని, భావి జీవితం దేశ సమగ్రతకు, జాతీయవాదుల నిర్మాణానికీ కృషి చేయాలని కోరారు. సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి శ్రమదోపిడికి గురౌతూ ఆత్మగౌరవం చంపుకొని పని చేస్తున్నారని భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం రాయికల్



మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి యాదవ్, మనోహరచారీ, టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాశాఖాధికారి మూలస్థం గంగాధర్, సీనియర్ భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి, టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి గడెల భూపతి, కర్ర శ్రీమతి ల ఉద్యోగ విరమణ సభలో ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్... కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, అల్లీపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కర్ర శ్రీమతి ల ఉద్యోగ విరమణ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు ఉద్యోగ జీవితం లో చేసిన సేవలను, సామాజిక చైతన్యాన్ని, జాతీయ భావాలను, దేశభక్తి ని కొనియాడారు. దేశం గర్వించే ఎందరో దేశభక్తులను తయారు చేసారని, భావి జీవితం దేశ సమగ్రతకు, జాతీయవాదుల నిర్మాణానికీ కృషి చేయాలని కోరారు. సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి శ్రమదోపిడికి గురౌతూ ఆత్మగౌరవం చంపుకొని పని చేస్తున్నారని భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం రాయికల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి యాదవ్, మనోహరచారీ, టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాశాఖాధికారి మూలస్థం గంగాధర్, సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు శ్రీపతి రాఘవులు, గజ్జెల నరేందర్, తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, గజ్జెల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం రోజున సారంగాపూర్, బుగ్గారం మండలాల్లోని యశ్వంత్ రావుపేట, బట్టపల్లి, పోతారం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ , తదితరులు ఉన్నారు.

## కొనుగోళ్లు వేగంవంతం కి చర్యలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెల్దుర్తి,మోతే, తిమ్మాపూర్, అంతర్గం,దరూర్, నర్సింగపూర్ తదితర కేంద్రాలను సివిల్ సప్లయ్ అధికారి వరప్రసాద్, ఎపియం వి.గంగాధర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోళ్ళు వేగవంతం చేయుటకు సిబ్బంది కి,కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. రూరల్ మండలం లో 17,అర్బన్ మండలంలో 5 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని,సంబంధిత డాక్యుమెంట్లు సేకరించి జిల్లా కార్యాలయంలో ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. కేంద్రాల్లో మౌళిక సదుపాయాలను పరిశీలించడం జరిగింది. ఏ.ఈ.ఓ.లు శ్రీనివాస్,రమ్య,నాగరాజు, హరీష్,సి.సి.లు మరియా, గంగారాం, సాగర్, వి.ఓ.ఏ.లు జల, మమత,విజయ, పావని, విజయ, మమత,నిర్వహకులు,రైతులు ఉన్నారు.

## ఎంపిగా ప్రశ్నించే గొంతుక వినోద్ కుమార్‌నే గెలిపించుకుందాం

**- కొడిమ్యాల భారాస పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్**

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు, గౌరాపూర్, నర్సింహుల పల్లి, నమిలకొండ, వివిధ గ్రామాల నాయకుల ఇంటికి భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసి ప్రస్తుత పరిస్థితిల గురించి మాట్లాడి కేంద్రం లో ఏ ప్రభుత్వం కొలువుదీరిన తెలంగాణ రాష్ట్ర సమస్యల పట్ల, కరీంనగర్ పార్లమెంటు సమస్యలపై పార్లమెంటులో మాట్లాడి కరీంనగర్ ను అభివృద్ధి చేసే బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించుకుంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బారాస మండల నాయకులు బొడ్డు రమేష్, ఒల్లాల లింగాగౌడ్, కొత్తూరి స్వామి, బైరి వెంకటి, కాయిత రాజు, అబ్రహం, రాజ్ పాల్, అనిల్, మహేష్, అజయ్, నరేష్, మల్యాల లింగయ్య, అంజి, పరదేశి, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వుల క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ అధికారి

**సూర్య -కోరుట్ల**



మండల వ్యవసాయ అధికారి సోమవారం మండలంలోని జోగినిపల్లి గ్రామం లో నువ్వుల క్షేత్రాలను సందర్శించారు, ఇందులో భాగంగా వ్యవసాయ పరిశోధనా స్థానం పొలాస వారు అందజేసిన జె సి ఎస్-3287 నువ్వు రకం పంటను పరిశీలించారు. జె సి ఎస్3287 దీర్ఘ కాలిక నల్ల నువ్వు రకం దీని పంట కాలం 90 నుండి 95 రోజులు, ఈ రకం నువ్వు కాయ తొలుచు పురుగు కొంత వరకు తట్టుకొని 4.5 నుండి 5 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుందిఅని తెలిపారు. ఈ సందర్శన కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి నాగమణి , రైతులు నాగేశ్వర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.



## ఓటరు అవగాహన కై మెహిందీ కార్యక్రమం

**సూర్య, కోరుట్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, అదనపు జిల్లా కలెక్టర్ జగిత్యాల, మున్సిపల్ కమిషనర్ కోరుట్ల ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉన్న ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ఓటరు అవగాహన సదస్సులో భాగంగా సోమవారం మెహిందీ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ సభ్యులు, అధ్యక్షురాళ్లు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఎమ్మెల్సీ రమణ పరామర్శ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తండ్రి హనుమంత రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, వారి సతీమణి సంధ్య లు జగిత్యాలలోని ఎమ్మెల్యే స్వగృహంలో పరామర్శించారు. వారి వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఓటరు అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సూచనల మేరకు జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఓటరు అవగాహనలో భాగంగా సోమవారం స్వయం సహాయక బృందాలతో మెహెంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్లు, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, డి ఎం సి సునీత, టి ఎం సి రజిత , శివ , జలెందర్, రాము, సి వో లు సంధ్య, రాధ, జ్యోతి పల్లవి, శరణ్య, టి ఎల్ ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామానికి చెందిన నీరటి ఆదిత్య కరీంనగర్లో పాలిటెక్నిక్ పరీక్ష రాసి బైక్ పై వస్తుండగా పుదూరు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదిత్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ చెట్లపెల్లి మోహన్ రెడ్డి, ఎల్ల రాజన్న,తరాల వెంకటేష్,దాసరి నర్సయ్య, ఉన్నారు.

## కరీంనగర్ నామినేషన్ కు భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య - కథలాపూర్**

కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం కరీంనగర్ కు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా పిసిసి కార్య వర్గ సభ్యుడు తొట్ల అంజయ్య మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని అన్నారు. దేశము లో మోడీ నియంత పాలన కు భారతదేశ ప్రజలు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానని తన నియంతృత్వానికి నిదర్శనమని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో ఐదేళ్ళు పార్లమెంటు సభ్యులుగా ఉన్న మాజీ ఎంపి వినోద్ కుమార్,ఇపుడున్న ఎంపి బండి సంజయ్ లు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ%శీ%లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు. అప్పటి మాజీ ఎంపి,ప్రస్తుత బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేసిన అభివృద్దేనని గుర్తు చేశారు. జై ఆది శ్రీనివాస్, జై జై కాంగ్రెస్ అంటు నినాదాలు చేస్తూ వెళ్లారు.

# వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం

## - మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అలాంటి వారికి పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి ఆయాన ముఖ్య అతిధిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి యొక్క అభివృద్ధికి కృషి చేసిందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడిన



తర్వాత కొత్త మండలాలు, నియోజకవర్గాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గంట రాములు, మండల అధ్యక్షులు మరుకు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు దాసరి ఉష, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పైలట్ సేవలకు అవార్డు ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఎండి.హబీబ్ కు 108 పై ఉత్తమ పైలట్ గా అవార్డును సోమవారం అందజేశారు. హైదరాబాదులోని 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ హెడ్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర స్థాయి 108 ఉద్యోగులకు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని లో డ్యూటీ చేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి మరియు పైలెట్ హబీబ్ రాష్ట్రస్థాయి అత్యుత్తమ అత్యవసర వైద్య సేవా అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ తెలంగాణ హెడ్ సి ఓ ఓ ఖాలిద్ మరియు డైరెక్టర్ వెంకటేశం చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర స్థాయి అవార్డు స్వీకరించినందుకు గాను పెద్దపల్లి జిల్లా 108 అధికారులు అయిన జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం జిల్లా ఇన్చార్జి కుమారస్వామి మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామింగ్ మేనేజర్ సలీం కి కూడా రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రోగ్రామింగ్ మేనేజర్ గా అవార్డు రావడం జరిగింది ఈ అవార్డు పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## వలస నీలయ్యకు ఘన సన్మానం



**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో శ్రీ భూదేవి సహిత బొడ్రాయి మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పూసాలకు చెందిన పద్మశాలి సంఘం జిల్లా నాయకులు వలస నీలయ్య తన తల్లిదండ్రులు వలస వీరేశం-కాంతమ్మల జ్ఞాపకార్థం లక్షా ఇరవై వెయిల ఖర్చుతో బొడ్రాయి విగ్రహాలు వితరణ చేసి గ్రానైట్ రాయితో ఫాట్ పాం నిర్మాణం చేపట్టడం పట్ల పూసాల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వలస నీలయ్య ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. బొడ్రాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయించడంలో ముఖ్యపాత్ర పోషించిన వలస నీలయ్య ను పలువురు అభినందించారు. ఈ పద్మశాలి సంఘం నాయకులు వలస భాస్కర్, పెగడ ఆంజనేయులు, పెగడ కిషన్, పూసల ప్రభాకర్, వలస రాజమౌళి నల్ల ప్రసాద్, నల్ల వెంకన్న, వొడ్నాల శ్రీనివాస్, ఓడ్నాల రమేష్, గుండేడి జగన్, పెగడ శంకరయ్య, మెరుగు శంకరయ్య, ఏల్లం శ్రీనివాస్, ఎలగం అంజయ్య, వలస సాయి, నల్ల వెంకన్నతో పాటు పలువురు పద్మశాలి కులభాంధవులు పాల్గొన్నారు.

## పగిలిన పైప్ లైన్ లు...పరిశీలించిన ఈఈ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని ఆర్ అండ్ బి పనులలో భాగంగా పైప్ లైన్ లు పగిలి పోగా వాటిని పెద్దపల్లి జిల్లా గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, ఇంట్ర ఈఈ గంగాధర శ్రీనివాస్ లు సోమవారం పరిశీలించారు. రోడ్డు పనులు నూతనంగా జరుగుతుండగా పలు ప్రాంతాల్లో పైప్ లైన్ లు పగిలిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరమత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆదేశించారు. ఎంపిడివో బి.శైలజ రాణి, సెక్రటరీ పోశం లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగతి హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్-డే కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ప్రగతి హైస్కూల్ లో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్-డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్-డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ లు మిర్యాల నాగరాజ కుమారి, అబ్బు కేశవ రెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులు ప్రైమరీ కి వెళ్తున్న సందర్భంగా మరియు ప్రైమరీ విద్యార్థులు అప్పర్ ప్రైమరీ కి వెళ్తున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్-డే నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇన్చార్జి రాము, తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

## భక్తి భావంతో పాటు సేవభావం కలిగి ఉండాలి

**సూర్య జూలపల్లి**



భక్తి భావంతో పాటు సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని కాంగ్రెస్ నాయ కులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దారబోయిన నరసింహం అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ మాల ధరించడంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని సుమారు 300 మంది హనుమాన్ మాలదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి చివరగా మండల కేంద్రంలో హనుమాన్ మాలదారులకు సోమవారం నిర్వహించానని,మాల ధారణతో ఆధ్యాత్మికత పెరుగుతుందని తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది సూచించారు.నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష స్వీకరించడం శుభపరిణామమన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా హనుమాన్ మాలధారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, పాతకుల అనిల్,కొమ్మ ఐలయ్య, తుమ్మ సతీష్,మల్లెత్తుల కనకయ్య, కొమ్మ పోచాలు, వెంకటరమణ, బండి స్వామి,ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ కుమార్,హనుమాన్ మాలదారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలి

### -ఆర్జీ-3, ఏపీఏ జీఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలని ఆర్జీ-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. జూన్-05 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో ఈ నెల 10వ తేదీ నుంచి జూన్ 05 వ తేదీ వరకు మిషన్ లైఫ్ స్టైల్ పై అవగాహన,ఈవెంట్స్ మొదలగు కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా సోమవారం జిఎం కార్యాలయం నందు ప్రతిజ్ఞ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జి-3 ఏపీఏ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ మన ప్రకృతి, పర్యావరణాన్ని అందరము కాపాడుకోవాలని, కాలుష్య నివారణ కోసం కావలసిన చర్యలను చేపట్టాలని అవసరం ఉన్నంతవరకే విద్యుత్తు ను ఉపయోగించుకోవాలని, లేనియెడల లైట్లు, ఫ్యాన్లు మొదలగు విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి ఉంచాలని, ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, డీజీఎం ఎన్విరాన్మెంట్ పి.రాజారెడ్డి, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్, ఐఈడీ డీజీఎం కాలెపు చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్చేజ్ అధికారులు పి.డి.సుధాకర్, ఈ.నాగేశ్వరరావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సేవ శిరోమణి అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ కు సేవ శిరోమణి అవార్డును అందజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాది పురస్కరించుకొని వెలుగు సామాజిక సంస్థ సోమవారం దుర్గా నగర్ లో ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు 2024 అవార్డును అందజేశారు. జబ్బర్ ఖాన్ ను శాలువాతో సత్కరించి మేమంటూ అందజేసి ప్రశంస పత్రాన్ని అప్పగించారు. ఈ అవార్డును సింగరేణి ఆర్జీ-1 జిఎం చింతల శ్రీనివాస్ నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపాటి అనిల్ చిర్ర రాజు, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజంపురం రాజేందర్, గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్ తో పాటు సురభి శ్రీధర్, సిహెచ్ కిషన్ రావు ఈ అవార్డును అందజేశారు. కాగా జబ్బార్ ఖాన్ పలు సేవా కార్యక్రమాలతో పాటు పాత్రికేయ రంగంలో వివిధ వార్తలను రాయడం తో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. తనను గుర్తించి అవార్డు అందజేసిన సురభి శ్రీధర్ కు జబ్బర్ ఖాన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యారం బోర్డ్ స్టేట్ టోర్నమెంట్ లో మొదటి స్థానం సాధించిన రాజయ్యకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ వాస్తవ్యుడు, మాజీ సింగరేణి కార్మికుడు అడ్డూరి రాజయ్య తెలంగాణ వ్యాప్తంగా మేడ్చల్ జిల్లాలో ఈ నెల 10వ తేదీన జరిగిన వెటర్నస్ క్యారం బోర్డ్ స్టేట్ టోర్నమెంట్ లో పాల్గొని మొదటి స్థానం సాధించడం జరిగింది. సెంటినరీ కాలనీ లోని ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో ఈ సందర్భంగా అడ్డూరి రాజయ్య ను శాలువాతో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటేసి గోసపడుతున్నారు...బీజేపీ కి ఓటేస్తే ప్రజలు ఆగమైపోతారు

## - బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ - ఎమ్మెల్యే గంగుల కమలాకర్

## - కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలిస్తే డబుల్ ఇంజన్ లా పని చేస్తాం

**సూర్య మల్యాల**

కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ బడి తేలేదు... గుడి తేలేదని ఐదు సంవత్సరాలు ఎంపిగా నియోజకవర్గం అభివృద్ధి మాట దేవుడెరుగు... ఆలయా ల అభివృద్ధికోసం ఐదు రూపాయలు తేలేదన్నారు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. చొప్పదండి నియోజకవర్గములోని మల్యాల మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్లి మాట్లాడు తూ తెలంగాణకు 23 నవోదయ పాఠశాలలు రావల్సి ఉంటే... పదేళ్ళ బిజెపి పాలనలో ఒకటం టే ఒక్క నవోదయ పాఠశాలకూడా రాలేదని విమర్శించారు. నవోదయ పాఠశాల ఎందుకు తీసుకురాలేదంటూఓట్లకోసం వచ్చే బండిసంజయ్ ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎంపి పదవి ఏమైన బండి కోసం తీసుకువచ్చారా... ఎమ్మెల్యేగా ఓడిపోతే... ఎంపిగా పోటీ చేసేందుకు... కరీంనగర్ ఎంపి పదవి పునరావాసమా అంటూ నిలదీశారు.. బండి సంజయ్ 5 సంవత్సరాల కాలంలో ప్రజా



సమస్యలను పట్టించుకోలేదు. నన్ను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తీసుకొస్తానని పేర్కొ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గారడీ మాటలు... మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపె డుతుందని.. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పై ప్రజలకు విసుగు వచ్చిందన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ...తెలంగాణ ప్రాంత హక్కుల గురించి పార్లమెంట్ లో గళమెత్తి ప్రశ్నించే గొంతుక కావాలన్నారు.. కరీంనగర్ ఎంపిగా వినోద్ కుమార్ స్మార్ట్ సిటీ... ట్రిపుల్ ఐటి తీసుకువచ్చాడన్నారు. అయితె 2019లో ఓడిపోవడంతో ట్రిపుల్ ఐటికూడా రాకుండా పోయిందన్నారు. కరీంనగర్ఎంపీ గా వినోద్ కుమార్ గెలిస్తే ఎమ్మెల్యే తాను రాష్ట్రంలో... ఎంపిగా వినోద్ కుమార్ పార్లమెంట్ లో పోరాడి .. డబుల్ ఇంజన్ లా పనిచేసి నిధులు తీసుకువస్తామన్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ధి లో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీటీ సి రామ్మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదన్ రావు, రామలింగరెడ్డి, జిల్లా.జడ్పీ కో ఆప్షన్ సుబాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ ల్యా ప్రవీన్ కుమార్, నర్సయ్య, సురేందర్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

## - కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి ఎండి.హాఫీజ్ ఉద్దీన్ తో పాటు మరో వందమంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాల ఆకర్షితులై ఆ పార్టీలో చేరగా వారికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మూడు రంగుల జెండా కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, జాగిర్ధర్ నజీముద్దీన్, ముబీన్, అడ్వకేట్ తాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నజీమ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, తమ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదములు



తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే 6 గ్యారటీలలో 4 పథకాలు అమలులోకి రావడం జరిగిందని, పార్లమెంటు ఎన్నికలకు తర్వాత మరిన్ని పథకాలతోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వివరించారు. మే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దివంగత నేత కాక వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకో వాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్ లు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మరొక కార్యక్రమంలో అంతర్గాం మండల కోఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ పాషా, మాజీ వార్డ్ సభ్యులు దాసరి నంబయ్య (రమేష్ )తో పాటు మరో వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కూడా రాజ్ ఠాగూర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంతర్గాం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటీ బాలరాజు, పొట్యాల ఎంపిటిసి మస్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల రాజకీయ ఎదుగుదలకు కాంగ్రెస్ ద్రోహం

## - మాదిగల ప్రయోజనాల కోసమే బిజెపికి మద్దతు - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ

**సూర్య, హుజురాబాద్**

మాదిగల రాజకీయ ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ నమ్మించి ద్రోహం చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ అన్నారు. సోమవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట ఇచ్చి మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఆరితేరిందని గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోనూ అదే జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 12 శాతం ఉన్న మాదిగలకు మూడు, నాలుగు సీట్లు రావాల్సి ఉండగా ఒకటి కూడా ఇవ్వకుండా రాజకీయంగా ఎదగకుండా కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో ఎస్సిలు అంటే కేవలం మాలలు మాత్రమే అని భావిస్తున్నారని అన్నారు. కొద్ది మంది ఉన్న రెడ్డిలకు ఆరు సీట్లు, 50 శాతం పైన ఉన్న బీసీలకు రెండు సీట్లు ఇచ్చారని, అది కూడా ఓడిపోయే మెదక్, సికింద్రాబాద్ లో ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ



మాదిగల తో పాటు బీసీలను, ముస్లింలను విస్మరించిందని, అందుకే ఈ ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాల ఓటర్లు కాంగ్రెస్ ను బహిష్కరించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అంటే కేవలం రేవంత్ రెడ్డి గొప్పతనం కాదని, కేసిఆర్ మీద వ్యతిరేకతే వారి విజయమని అన్నారు. కేసిఆర్ నియంతృత్వ%శ% మాదిగలు నష్టపోయారని, అందుకే ఈ ఎన్నికల్లో ఎవరు టిఆర్ఎస్ కు ఓటు వేయరాదని ఆయన కోరారు. బిజెపి కోరికలను తీర్చడానికి ప్రధాని మోడీ ముందుకు వచ్చారని, అందుకే ఈ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చామని అన్నారు. సామాజిక న్యాయం ప్రధాని మోడీ పాటిస్తున్నారని అన్నారు. మాదిగల జాతి ప్రయోజనం కోసం ఎమ్మార్పీఎస్ పని చేస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, వెంకట్ స్వామి, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొరగాల సారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలి



**సూర్య- కోరుట్ల**

ప్రతి కార్యకర్త రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఎంపీ అభ్యర్థి కోసం ఓటింగ్ శాతం పెరిగే విధంగా కృషి చేయాలని కోరుట్ల అసెంబ్లీ ప్రభారీ రామ్ సుధాకర్ అన్నారు. సోమవారంపట్టణ బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కోరుట్ల అసెంబ్లీ ప్రభారి రామ్ సుధాకర్ ,పట్టణ ఎలక్షన్ ఇంచార్జ్ వద్దేపల్లి శ్రీనివాస్ , అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో ప్రతి పోలింగ్ బూత్ లో 70 శాతం పైగా ఓటింగ్ జరిగిందని ఈసారి కూడా ఓటింగ్ శాతం70 శాతానికి పైగా పెరిగేలా చూడాలని అదేవిధంగా ప్రతి బూతులో ఓటర్లను కలుస్తూ ఆప్ కి బార్ 400 పార్ ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్అనే నినాదంతో ప్రధాని నరేంద్ర మోడీ గారిని మూడవసారి ప్రధానమంత్రి చేసుకోవాలని మన ఇందురు పార్లమెంటు స్థానాన్ని గెలిపించి నరేంద్ర మోడీ కి బహుమతి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు సూదావేణి మహేష్ , బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాడవేణి నరేష్, పెండం గణేష్ ,సీనియర్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్ ,ప్రధాన కార్యదర్శిలు చెట్లపల్లి సాగర్, ఇట్యల నవీన్ ,ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# భాషా పండితులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## - ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్.

**సూర్య,రాయికల్**



భాషా పండితులకు టెట్ నుండి మినహా యిం పు ఇవ్వా లనీ ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. రాయికల్ మండల ంలోని అల్లీపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కర్ర శ్రీమతి, కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి ల ఉద్యోగ విరమణ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు ఉద్యోగ జీవితం లో చేసిన సేవ లను, సామాజిక చైతన్యాన్ని,జాతీయ భావాలను,దేశభక్తి ని కొనియా డారు. దేశం గర్వించే ఎందరో దేశభక్తులను తయారు చేసారని,భావి జీవితం దేశ సమగ్రతకు, జాతీయవాదుల నిర్మాణా నికీ కృషి చేయాలని కోరారు.సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా యించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి శ్రమదోపిడికి గురౌతూ,ఆత్మగౌరవం చంపుకొని పని చేస్తున్నారని భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి,న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాయికల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి యాదవ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు మనోహరచారీ,టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాశాఖాధికారి మూలస్థం గంగాధర్, సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు,గజ్జెల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ షో కార్యక్రమానికి తరలి వెళ్లిన మానాల బిఆర్ఎస్ నాయకులు

**సూర్య మల్యాల**

కరీంనగర్ పార్లమెంటు ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ సోమవారం మల్యాల మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారురోడ్డు షో కార్యక్రమానికి మానాల గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు వివిధ వాహనాల్లోతరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో నలువాల సంజీవ్ ఎడిపెల్లి రాజయ్య తిరుపతి మహేష్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మండల బిజెపి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం

## - ఎంపీగా బండి సంజయ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయం

**సూర్య, బోయినపల్లి.**



భారతీయ జనతా పార్టీ బోయినపల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోయిన్పల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో పత్రికా సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజున ఎన్నికల సందర్భంగా బోయిన్పల్లి మండల కేంద్రంలో మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాట్లాడిన సందర్భంగా గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ గారు కరీంనగర్ పార్లమెంటు ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఉన్నప్పుడ తెలంగాణలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమ స్యలు పరిష్కరించే దిశగా వెళుతుంటే బండి సంజయ్ కుమార్ పైన వందలాది కేసులు పెట్టడం జరిగింది అనేకసార్లు జైలు కూడా వెళ్లడం జరిగింది, బండి సంజయ్ కుమార్ ఏం చేయా లేదని చెప్పి మాట్లాడడము సిగ్గుచేటు, మొన్న శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ లో పోటీ చేస్తే ఓడిపోతానని భయంతో కరీంనగర్ నుండి హుస్నాబాద్ పారిపోయి గెలిచిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపోన్నం ప్రభాకర్, బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడడం సిగ్గు చేటు, పొన్నం ప్రభాకర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు పనిచేయని మీరు బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడడం మీ అవేకానికి నిదర్శనం, నీకు ధైర్యం ఉంటే కరీంనగర్ పార్ల మెంట్ లో పోటీ చేసి బండి సంజయ్ కుమార్ గారి పైన గెల వాలని హితువు పలికారు, ఇంకోసారి బండి సంజయ్ కుమార్ గురించి గానీ కార్యకర్తల గురించి గానీ మాట్లాడితే ఉరుకునేది లేదన్నారు, ఈ కార్యక్ర మంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, దళిత మోర్చా మండల అధ్య క్షులు సుంకపాక ప్రభు,బిజెపి మండల ఉపా ధ్యక్షులు పాలోజీ రాజేంద్రప్రసాద్, బిజెపి నాయ కులు క్యాతం తిరుపతిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు కొనుకటి హరీష్, నీలోజిపల్లె భూత్ అధ్యక్షులు ఎర్ర మధుకర్, పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ పై అందరికీ అవగాహన ఉండాలి

**- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : మారుతి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండల పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ ద్వారా కనుక్కొని, బాధితులకు తిరిగి వేములవాడ రూరల్ పోలీసులు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మారుతి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన ట్లైతే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని,తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకొని, పోగొట్టుకున్న వ్యక్తి కి అందజేయడం జరుగుతుందన్నారు. సీఈఐఆర్ ద్వారా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాయక్ కి, స్థంభంపల్లి కి చెందిన మహేష్ కి తన ఫోన్ అందించటం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితులు వేములవాడ రూరల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూసారా పరీక్షపై రైతులకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల అవగాహన

**సూర్య,ఇల్లంతకుంట**





మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నాలుగవ రోజులో భాగంగా రైతులకు భూసార పరీక్ష పై అవగాహన కల్పిస్తూ మట్టి నమూనా ఎక్కడ ఎలా ఎప్పుడు తీసుకోవాలి,వాటి యొక్క ఫలితాలు భూమి ఆరోగ్య కార్డులు ఎలా ఇస్తారో రైతులకు అవగాహన కల్పించారు. అందులో భాగంగానే అంగన్వాడీలో చిన్న పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశ ప్రజల్లో ఎక్కువమంది బాధపడుతున్న రక్తహీనత పిల్లల్లో ఎదుగుదల లోపం మధుమేహం, ఊబకాయం, రుగ్మతలకు, వరి,గోధుమ ఆహార పదార్థాలు మూల కారణం వరి గోధుమల నుంచి జొన్నలు కొర్రలు వంటి చిరుధాన్యాల వైపు దృష్టి మళ్లిస్తే అనేక విధాలుగా మేలు జరుగుతుందని తెలియజేశారు. చిరుధాన్యాలతో వివిధ రకాల వంటకాలు చేసి వాళ్లకు చిరుధాన్యాల యొక్క పోషక గుణాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాఎం. టి అరుణ్ బాబు, కె.భవ్య శ్రీ, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## వెలిచాల నామినేషన్'కు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, ఇల్లంతకుంట..**

కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు వేసే నామినేషన్ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఇల్లంతకుంట ఎంపిపి వుట్కూరివెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, శ్రేణులు కరీంనగర్ జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్య, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కీస కేశవరెడ్డి, కీసరికనుకయ్య, శ్రీనివాస్ గౌడ్,రాంప్రసాద్, కన్ని గౌడ్, రాజేందర్‌రెడ్డితో పాటుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**




రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో సోమవారం శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన,నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. ఆది స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఎమ్6 ఆది శ్రీనివాస్ ఆకాంక్షిం చారు. వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటిక్యాల వెంకటేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు ఇటిక్యాల లింగయ్య,మాజీ సర్పంచ్‌లు ఇటిక్యాల నవీన- రాజు,ఇటిక్యాల శ్రీనివాస్,సిలువేణి మల్లేశం,ఆరె సంఘ అధ్యక్షులు సిలువేణి తిరుపతి,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఘనంగా ఫాజిల్ నగర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**- ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు : కొలుపుల లక్ష్మీ నారాయణ**





**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొలుపుల లక్ష్మీనారాయణ అధ్వర్యంలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ నేపథ్యంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు రామస్వామి, కనకలక్ష్మి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ వార్షికోత్సవం

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోరం గ్రామంలో ఒకటవ రెండవ అంగన్వాడి సెంటర్లో సోమవారం ప్రీ స్కూల్ వార్షి కోత్సవం నిర్వహిం చారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల మాట్లాడుతూ పిల్లల సంపూర్ణ అభివృద్ధి లేదా బడికి సంసిద్ధులు చేయడం ప్రీస్కూల్ ముఖ్య ఉద్దేశం. ప్రీస్కూల్ విద్యతో చిన్నారులకు అనేక లాభాలు ఉన్నాయి. ముఖ్యంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు మెదడు శరవేగంగా అభివృద్ధి చెందే దశలో వారికి అవగాహనతో కూడా విద్య అందించాలి. దీని ద్వారా భవిష్యత్తులో వారికి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని మేధోశక్తి పెరుగుతుందని ఇంట్లో ఉన్నట్లు అనిపించేలా విద్యాబోధన సాగుతుందని ఆటపాటలతో విద్య నేర్పడం ద్వారా పిల్లలు శారీరకంగా మానసికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. తహసిల్దార్ పుష్పలత, సూపర్వైజర్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని పోత్తురు గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ జాతర శకటోత్సవం (బండ్ల జాతర వైభవంగా జరుపుకున్నారు. రైతులు ఎడ్ల బండ్ల తో ఆలయం చుట్టూ తిరిగి మొక్కులు తీర్చుకున్నారు.మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డప్పు చప్పుల్లా మధ్య పూనకాలతో ఊగిపోయారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, పరశురాములు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్, రైతులు, గ్రామస్తులు,నాయకులు, పాల్గొన్నారు.



# ఫేక్ ఫింగర్ ప్రింట్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు

## -ప్రధాన్ మంత్రి కౌశల్ కేంద్రం పేరుతో ఘరానా మోసం

## -జేమ్స్ బాండ్ సినిమా లాగా అనిపించింది - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

భారత ప్రభుత్వం ఆధీనంలోని స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న "ప్రధాన్ మంత్రి కౌశల్ కేంద్రం" (పిఎంకేకే) నిర్వహిస్తున్న కొంతమంది వ్యక్తులు ఫేక్ ఫింగర్ ప్రింట్స్ తయారు చేస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వ స్కీంను దుర్వినియోగం చేయడమే కాకుండా, ఫేక్ ఫింగర్ ప్రింట్స్ తయారు చేయడం జేమ్స్ బాండ్ సినిమా తలపిస్తోందని సిపి చెప్పారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోప్రధాన్ మంత్రి కౌశల్ కేంద్రాన్ని నిర్వహిస్తున్న అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటడ్ సంస్థ నిర్వాహకులను అదుపులోకి తీసుకొని విచారిం చగా నివ్వెర పోయే అంశాలు తమ దృష్టికి వచ్చినట్లు వివరించారు. దేశంలోని నిరుద్యోగ యువత ఉపాధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ కోసం ఉచితంగా పలు కోర్సులను పిఎంకేకే ద్వారా కేంద్ర ప్రభుత్వం భోపాల్ కేంద్రంగా నిర్వహిస్తుండగా అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కొన్ని బాధ్యతలు అప్పగించింది. ఈ సంస్థ హైదరాబాద్ లో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోగా, భోపాల్ లో హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్ గా సాహిల్ వలి, హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ గా అవునురి శ్రీనివాస్ భాధ్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఆఫీస్ పరిధిలో మంచిర్యాల తోపాటు హుజుర్ నగర్, జనగామ లో ఈ సంస్థ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు ఉన్నాయి. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా





నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. 2020 నుంచి ఏడాదికి 320 మందికి చొప్పున ప్రతి సెంటర్ లో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుండగా, ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.3 వేలు చెల్లిస్తున్నట్లు సిపి తెలిపారు. అయితే ఈ కోర్సులకు హాజరయ్యేవారు తప్పనిసరిగా తమ ఫింగర్ ప్రింట్ ను ప్రతిరోజు చేయాల్సి ఉండగా ఇది సాధ్యం కాకపోవడంతో తప్పుడు పద్ధతుల్లో ఆ నిర్వాహ కులు ఫింగర్ ప్రింట్స్ తయారుచేసినట్లు చెప్పారు. మంచిర్యాల లోని సెంటర్ లో ఈ ఏడాది 300 మంది అభ్యర్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఇందులో నుండి ప్రతి రోజు సగటున 50 మంది యువకులు మాత్రమే హాజరవు తున్నారు. దీంతో ఆ సంస్థ నిర్వాహకులకు నష్టం వస్తుందని భావించి హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి, హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ అవునురి శ్రీనివాస్ సూచన మేరకు మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్థుడైనా నర్సంపేట కు చెందిన విజయ్ అనే వ్యక్తి సూచన మేరకు సలీం జాఫర్, వెంకటేశ్వర్లు యొక్క సహాయంతో 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్ లను తయారుచేసినట్లు సిపి శ్రీనివాసులు వెల్లడించారు. గైర్హాజరు అయిన అభ్యర్థుల అటెండెన్స్ ను అట్టి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా వారు బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేసి అందరు అభ్యర్థులు హాజరు అయినట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేస్తున్నారు. ఇట్టి స్కామ్ గురించి సమాచారం రావడంతో వెంటనే తన ఆధీనంలోని టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాల లో నిర్వహింపబడుతున్న సెంటర్ లో సెర్చ్ చేయడంతో పాటు ఆఫీస్ ఇంచార్జ్ దేవేందర్ ను విచారించగా ఇట్టి వివరాలు బహిర్గత మైనట్లు ఆయన వివరించారు. వెంటనే తమ పోలీసులు హైదరాబాద్ కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేట కు చెందిన సలీం జాఫర్, వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేయడంతో పాటు, ఇట్టి స్కామ్ లో ముఖ్య సూత్రదారులైన భోపాల్ కు చెందిన సాహిల్, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్ ను తదుపరి విచారణ అనంతరం అరెస్టు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, టాస్క్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

## కూరగాయల మొక్కల నర్సరీలో అగ్నిప్రమాదం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రలో కూరగాయల మొక్కల నర్సరీలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో సోమవారం రోజున అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికు లు ప్రమాదాన్ని ఆపేందుకు ప్రయత్నం చేసినప్పటి మంటలు అదుపులోకి రాలేదు. వెంటనే ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించారు. ఈ సంఘటనలో ఎవరికి ప్రమాదం జరిగనప్పటికీ నర్సరికి నష్టం జరిగిందని నర్సరీ నిర్వాహకులు పేర్కొన్నారు.

## చిన్న గుండెకు...పెద్ద జబ్బు

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పి హెచ్ సి లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రోకండ్ల రాజగోపాల్ కుమారుడు రోకండ్ల అంచిత్(10) గుండె జబ్బు తో పోరాడుతున్నాడు. ఎంతో చలాకీగా అందంగా ఉండి అన్ని రకాల చికిత్సలను చిరునవ్వుతో ఓర్చుకుంటున్న అంచిత్ చిరంజీవి గా ఉండాలంటే చివరగా " గుండె మార్పిడి చికిత్స " తప్ప మరో మార్గం లేదు అని డాక్టర్స్ తెలియజేశారు. బెంగుళూరులోని నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో గుండె మార్పిడి కోసం రిజిస్టర్ అయి కొద్ది రోజుల్లో గుండె మార్పిడి కోసం చికిత్స కోసం చిన్నారి ఎదురుచూస్తున్నాడు. అయితే చికిత్స కోసం నలభై లక్షల పై ఖర్చు అవుతుంది. అది చిరుద్యోగి అయిన అతని తల్లిదండ్రులకు తలకు మించిన ఆర్థిక భారం. ఈ విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ సహకరించడానికి ముందుకు రావడం హర్షనీయం. జిల్లా అధికారులు కూడా తమ వంతు సహకారానికి ముందుకు రావడమైనది. ఆర్థిక సహాయం అందించి అంచిత్ ను బతికించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆర్థిక సహాయం అందించాల్సిన వారు సెల్ నెం.9849811511 కి ఫోన్-పే, గూగుల్-పే చేయాలని కోరుతున్నారు.

## నీలగిరి వనంలో అక్రమ మట్టి తరలింపు

### - పట్ట పగిలే యదేచ్ఛగా మట్టి రవాణా

### - చెలరేగిపోతున్న మట్టి మాఫియా

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండల పరిధిలోని నీరుకుల రోడ్ గల నీలగిరి వనంలో నుండి గత కొద్ది రోజులుగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. పట్టపగలే యదేచ్చగా టిప్పర్లలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు. అర్ధరాత్రి వేళలో గుట్టుచప్పుడు కాకుండా టిప్పర్లతో, ట్రాక్టర్లతో మట్టి దోపిడీ చేస్తూ మట్టి బకాసురులు చెలరేగిపోతున్నారు. మట్టి మాఫియా ఆగడాలకు అంతు అదుపు లేకుండా పోతుందని పలువురు ఆరోపణలు వినిపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో జెసిబి లతో మట్టిని తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ మట్టి తరలిస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో సందట్లో సడేమియా లాగా విచ్చలవిడిగా అక్రమ మట్టి తరలిస్తున్నారని, అక్రమార్కులను ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తమ ఇష్టానుసారం విచ్చలవిడిగా అక్రమంగా మట్టి తరలిస్తున్న మట్టి మాఫియాకు ఎవరి అండదండలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న మట్టి మాఫియా ను అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. పలు సందర్భాల్లో సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా జేసిబి లను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికి మట్టి మాఫియా చేస్తున్న వ్యక్తుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. తక్షణమే మట్టి మాఫియాకు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతుల నిలువు దోపిడీ ఆగేనా ?

### - మిల్లర్ల దోపిడికి ఈసారైనా అడ్డుకట్ట పడినట్టేనా ? - కొత్త ప్రభుత్వం పై రైతుల ఆశలు

**సూర్య ఎండపల్లి**

ఆరుగాలం కష్టపడి లాభనష్టాల కు ఆశపడకుండా వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ధాన్యం పండించిన రైతులకు చివరికి ధాన్యం అమ్ముకునే విషయంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పంటకు చీడ పీడ పురుగులకు పంట నష్టపోయిన కూలీల కొరత అనేక ఇబ్బందులను అధిగమించి చేతికందిన పంటను అమ్ముకోవడం లో ప్రతి ఏటా రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గత రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తూకాలు వేసిఅన్నదాతను ఆదుకోవాలనే లక్ష్యం క్షేత్రస్థాయిలో విఫలమైంది . కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబోసి తాటిపత్రిల కొరతలను తట్టుకొని తుకాల కోసం పడిగాపులు కాచి నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా తూకానికి మించి ఎక్కువగా తూకం వేయడం ధాన్యాన్ని నిర్వాహకులు, మిల్లులకు పంపిస్తే కనికరించకుండా యజమానులు దాన్యం లో తేమ, తాలు, రంగు, పరిమాణము పేరిట కొరివి పెట్టి అన్నదాతలను గతంలో నట్టేట ముంచారు.ఒక పక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగానే ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆదేశాలు జారీ చేస్తున్నామని చెప్పినప్పటికీ ఫలితం లేకపోయిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.నాసిరకం ధాన్యమని ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాత బతుకులను రైస్ మిల్లర్లు రైతులను శాసిస్తున్నారు. రైతు పండించిన పంట నాణ్యమైనదో కాదో రైస్ మిల్లర్లు సర్టిఫికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. దీంతో ఆచితూచి కేంద్రాల నిర్వాహకులు కాంటాలు వేయడంతో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిలువ ఉండే పరిస్థితి ఏర్పడుతుంది . ఈసారైనా కొత్త



ప్రభుత్వం మొదటిసారి కొనుగోలు చేసే పంట కావడం ఇది ఎన్నికల సమయంలో కొనుగోలు కేంద్రాల్లో కోతలు లేకుండా రైతుల నిలువు దోపిడి ఆపే విధంగా రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**కొనుగోలు కేంద్రాల్లో పర్యవేక్షణ జరపాలి.**

కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ జరపాలి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు చేస్తూ ధాన్యం దిగుమతి ఆధారంగా వరుసక్రమంలో కాంటాలు వేయాలి అధికారులు

**రైతులకు నేరుగా టోకెన్లు అందించాలి.**

తేమశాతం, పరిమాణము, తాలు రంగు ,కొనుగోలు చేస్తామన్న నిబంధనలు సడలించాలని రైతులు కోరుతున్నారు. హమాలీల జాప్యం లేకుండా చూడాలని కనీసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలి. అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని మిల్లర్ల దోపిడీకి కనీసం ఈసారైనా అడ్డుకట్టవేసి రైతులను ఆదుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.



# లక్ష ఓట్ల మెజారిటీతో గోమాస శ్రీనివాసు ను గెలిపించుకుంటాం

**- ఎస్సీ వర్గీకరణ చేస్తామంటూ మాదిగలను కాంగ్రెస్ మోసం చేసింది..**

**- తాతను ఓడించాం మనవడిని ఓడించడం కష్టమేమీ కాదు.. - నేతకాని - మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో మందకృష్ణ మాదిగ**

**సూర్య పెద్దపల్లి**

లక్ష ఓట్ల మెజారిటీతో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమస శ్రీనివాసు ను గెలిపించుకుంటామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం పెద్దపెల్లి పట్టణం లో ఏర్పాటుచేసిన నేతకాని మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. పెట్టుబడిదారులకు అమ్ముడుపోయి మాదిగ కులస్తులకు పార్లమెంటు టికెట్ కేటాయించలేదని అన్నారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబానికి ఒకటే టికెట్ అని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఒకే కుటుంబానికి మూడు టికెట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గతంలో తాతను ఓడించిన ఘనత మాదిగలకు దక్కిందని ఇప్పుడు మనవడిని ఓడించబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు సహకరించలేదు, మోడీ ప్రభుత్వం వర్గీకరణకు అంగీకరించి కార్యాచరణ సిద్ధం చేసి మాదిగలకు అండగా నిలుస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరిగితే దళితుల్లో ఉన్న అన్ని వర్గాల వారికి వారి



జనాభా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయని తెలిపారు. బిజెపికి అండగా నేతకాని మాదిగ కులస్తులు నిలవాలని పెద్దపెల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాత శ్రీనివాసు ను భారీ మెజారిటీతో గెలిపించి మోడీకి బహుమా నంగా ఇవ్వాలని అన్నారు. బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని మారుస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నా రని, శత్రువు చేసే దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మొద్దని, బీజేపీ శ్రేణులు అయోమయానికి గురి కావద్దని, బీఫామ్ తీసుకొచ్చే బాధ్యత తనదేనని మందకృష్ణ మాదిగ తెలిపారు. పెట్టుబడి వర్గానికి కార్మిక వర్గానికి పోరు జరుగుతుంది అందులో కార్మిక వర్గం విజయం సాధించడం సులువైన మార్గం పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మాదిగ, నేతకాని ఓటర్లు నాలుగు లక్షలకు పైగా ఉన్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకుని గోమాస గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ని న పేదల కష్ట, సుఖాలు తెలుసు అని, అవతల వ్యక్తులు డబ్బు సంచులతో వస్తున్నారని, వారికి డబ్బు సంపాదించడం తప్ప పేదల కష్టసుఖాలు తెలియవు అని అన్నారు. మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటంలో నేను పాలుపంచుకుం టున్నానని మందకృష్ణ తలపెట్టిన ఏబిసిడి వర్గీకరణలో తాను చట్టసభలో పోరాడుతానని ఆ అవకాశం నాకు కల్పించి పార్లమెంటుకు పంపాలని ఏబిసిడి వర్గీకరణ చర్చలో పాల్గొని అమలు చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ కలువల శరత్, అంబాల రాజేందర్, చందు, పొట్ల రమేష్, సిరిసిల్ల శంకర్ , సమ్మయ్య, నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కూరి రాజమల్లు, దుర్గం రాజేష్, వివిధ మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# పొన్నం ప్రభాకర్ వి మతి భ్రమించిన మాటలు

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**సూర్య, వీణవంక**



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ పార్లమెంట్ కు బండి సంజయ్ ఏమి అభివృద్ధి చేయలేదని పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మతి భ్రమించి చేసిన వ్యాఖ్యలు అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తీవ్రంగా ఖండించారు. వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి జిల్లా, మండల నాయకులు పర్యటించి రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం చేయవలసిన పనుల గురించి గ్రామ నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గత పది సంవత్సరాలలో వేల కోట్ల రూపాయలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలు పంచుకుందని, గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన నిధుల కంటే రెండంతల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందని గుర్తు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ కు చేసిన అభివృద్ధి కంటే బండి సంజయ్ రెట్టింపు అభివృద్ధి చేశాడని, దీనిపైన మేము చర్చకు సిద్ధం.... మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎంపీ గా బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలో 1200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాడని ఈ విషయం పొన్నం ప్రభాకర్ కు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్ పరిధిలోని వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట దేవస్థానాల అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత పొన్నం ప్రభాకర్ కు లేదన్నారు. పార్లమెంట్ అభివృద్ధి కోసం పని చేస్తూనే, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ప్రజల పక్షాన పోరాడి ఎన్నో కేసులు ఎదుర్కొని జైలుకు పోయినా వ్యక్తి బండి సంజయ్ అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పొన్నం ప్రభాకర్ ప్రజల కోసం ఎక్కడ పోరాటాలు చేశాడో చెప్పాలనని డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంటుకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పకుండా బండి సంజయ్ మీద అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్న విషయాన్ని పొన్నం ప్రభాకర్ గుర్తుంచుకోవాలని సంపత్ రావు చురకంటించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి మొన్న అసెంబ్లీ ఎన్నికలల్లో వచ్చిన ఓట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని, ఎన్నికల తర్వాత పొన్నం ప్రభాకర్ మంత్రి పదవి ఊడడం ఖాయమని సంపత్ రావు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తో పాటు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జోడి ఆంజనేయస్వామి దేవాలయం అగ్రహారం

**– శ్రీ జోడి ఆంజనేయ స్వామి దేవాలయం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయాలలో ఒకటి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా 222**



అగ్రహారంలోని సంకట విమోచన భక్త వీరాంజనేయస్వామి క్షేత్రంలో రెండు రూపాల్లో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఒకటి భక్తాంజనేయ స్వామిగా రెండవది వీరాంజనేయ స్వామి రూపంలో కనిపిస్తారు. రెండు రూపాల్లో కనిపిస్తారు. కాబట్టే దీన్ని జోడాంజనేయస్వామి ఆలయంగా పిలుస్తారు. ఆనాటి కాలంలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేసి..1958లో స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవోపేతంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**ఆలయ చరిత్ర:**

ఈ దేవాలయ చరిత్ర ప్రకారం, ఇది 61 ఏళ్ల క్రితం నిర్మించబడింది. రాజగోపురాకు ముందు ప్రవేశ ద్వారం వద్ద హనుమాన్ విగ్రహం ఉంది. ఇది సుమారు 20 అడుగుల ఎత్తైన రూపంలో ఉంటుంది. ఇక్కడ నూతన వాహనాలకు పూజ చేయిస్తే వాహనగండం ఉండదని భక్తులు నమ్ముతారు. అందుకే దూర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి వాహనాల పూజ చేయించుకుంటారు. ముఖ్యంగా ఈ మార్గంలో వెళ్లే లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఆగి స్వామి వారిని దర్శించుకుని ధైర్యంగా ముందుకెళ్తుంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉన్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం తర్వాత అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలోనే ఎక్కువగా వాహన పూజలు జరుగుతాయని అర్చకులు చెబుతుంటారు. ఏటా హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే పెద్ద జయంతి, చిన్న జయంతికి హనుమాన్ మాలలు ధరించడానికి ఈ క్షేత్రానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు. గ్రహ దోషాలు, పీడలు తొలగాలంటే ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రతీతి. అగ్రహారం ఆంజనేయ స్వామి వారి ఆలయ ఆవరణలో మహా శివుని ఆలయం, శ్రీ సరస్వతీ మాత ఆలయం, తులసి మాత అమ్మవారి ఆలయం, నవగ్రహాల మండపం ఉంది. ప్రతిరోజు అంజనీ పుత్రుడునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మంగళ, శుక్ర, శనివారాల్లో అగ్రహారం ఆంజనేయ స్వామివారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆలయానికి కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి నుంచి వెళ్లొచ్చు. ఈ ఆలయం సిరిసిల్ల నుంచి 7కిలోమీటర్ల దూరంలో ఉంది. కరీంనగర్ నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్ నుంచి వచ్చే వారు కరీంనగర్ లేదా సిరిసిల్ల నుంచి వెళ్లి స్వామివారిని ద్రశించుకోవచ్చు. జోడాంజనేయ స్వామి ఆలయానికి 6 కిలోమీటర్ల దూరంలో వేములవాడ శ్రీ రాజన్న గుడి, 65 కిలోమీటర్ల దూరంలో కొమురవెల్లి మల్లన్న ఆలయం ఉంటుంది. ధర్మపురి నరసింహా స్వామి వెళ్లాలనుకునే వారు మరో 75 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

# బీడీ టేకే దారులకు కమిషన్ డేటు పెంచాలి

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్రంలో వివిధ నమూనా రకాల బీడీ పరిశ్రమలలో పనిచేసే బీడీ టేకేదారులకు కమిషన్ రేట్ పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ బీడీ టేకేదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుతారి రాములు బీడీ యజమానులను డిమాండ్ చేశారు .బీడీ టేకిదారు ల సమావేశం లో మాట్లాడుతూ నిత్య జీవితాల వస్తువుల ధరలు పెరిగిపోయి నందున పెట్రోల్ డీజిల్ ధరలు అనేకసార్లు పెరిగినందున, ఎగుమతి దిగుమతి ట్రాన్స్ పో ర్ట్ ఖర్చులు పెరిగినందున బీడీ టేకేదారులకు కమిషన్ రేటు వెంటనే పెంచా లన్నారు .గత రెండు సంవత్సరాల క్రితం కమీషన్ రేటు కోసం చేసుకున్న ఒప్పంద గడువు ముగిసినందున వెంటనే చర్చలకు పిలిచి అగ్రిమెంటు చేయాలన్నారు ఒక్క 1000 బీడీలకు 18 రూపాయల కమిషన్ నుండి 30 రూపాయలకు పెంచాలని గతంలో మాదిరిగా బీడీ టేక్ ఏ దారుల ద్వారా బీడీ కార్మికులకు కూలి డబ్బులను పంపిణీ చేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. బ్యాంకు ద్వారా కార్మికులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అగ్రిమెంట్ సమయంలో బీడీ టేకేదారుల నుండి తీసుకున్న సెక్యూరిటీ డబ్బులను బ్యాంకులో జాయింట్ ఫిక్స్డ్ డిపాజిట్ చేసి వచ్చే బ్యాంకు వడ్డీని కమీషన్ దారులకు చెందటట్లు చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలన్నారు .అలాగే లేబర్ లైసెన్సు ఇంటి అద్దెలు మున్సిపల్ టాక్సీలు బీడీ కంపెనీ దారులే భరించాలన్నారు .న్యాయమైన తునికాకు సరఫరా చేయాలని నాన్పీఎఫ్ కార్మికులకు పిఎఫ్ నెంబర్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ టేకదారులకు జీవన భృతి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .ఈ సమావేశంలో దేశాయి బీడీ టెలిఫోన్ బీడీ శివాజీ బీడీ చార్ బాయ్ బీడీ సీజే పటేల్ బీడీ 30 నెంబర్ బీడీ భారత్ బీడీ జెమినీ గౌతమ్ మయూరి గణేష్ బీడీ టేకేదారులు సాంబయ్య శంకర్ రవి నరసయ్య సత్తయ్య బాపూరావు బలరాం భూమన్న శేఖర్ ప్రసాద్ మల్లేశం ప్రతాపరెడ్డి రమేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల నామినేషన్ దాఖలులో పాల్గొన్న ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

కరీంనగర్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న వెలిచాల రాజేందర్ రావు సోమవారం నామినేషన్ ను దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి తన చాంబర్లో నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్,చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నాయకులతో కలిసి వేర్వేరుగా అందజేశార

# అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం మలయాళం గ్రామాల్లో అంగన్వాడి 1,2,3,4 కేంద్రాల్లో సోమవారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆట పాటల ద్వారా నృత్యాలు చేశారు. ప్రతి సంవత్సరం అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. నాలుగు అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు ఒకే చోట వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సంధ్య, అనిత, జ్యోతి, మంజుల చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.